# గణితం (211)

## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**గమనిక:** 1. అన్ని ప్రశ్నలు తప్పనిసరిగా జవాబులు వ్రాయవలెను.
2. ప్రతి ప్రశ్నకు ఎన్ని మార్కులో తెలియజేయబడినది.
3. మీ జవాబు పత్రం మొదటిపేజీలో పై భాగమున మీ ఎన్‌రోల్‌మెంట్ నంబర్, AI పేరు, సబ్జెక్ట్ వ్రాయవలెను.

**1. ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. పునీత్ తన BMI సరిచేసుకొనుటకు ప్రతీరోజు ఉదయం నడకకు వెళ్ళును. తను రోజూ వారి నడిచిన అడుగులను ఈ క్రింది పట్టికలో వ్రాసుకొనెను.

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| 3500 | 3000 | 2700 | 3200 | 2300 | 2800 | 4000 |

i. పునీత్ వారం మొత్తంలో నడిచిన అడుగులు ఎన్ని?
ii. వారంలో ఏరోజు ఎక్కువ అడుగులు నడిచెను?
iii. వారంలో అతడు నడిచిన సరాసరి అడుగులు ఎన్ని? (పాఠం-23 చూడండి)

| | | | | |
|---|---|---|---|---|
| $X^2 + 1$ | $X - 1$ | $X^3 + X^2 + 1$ | $X^4 + X^2 + 1$ | $X^4 + 1$ |
| $4x + 3$ | $4x - 3$ | $X^2 + 2X + 1$ | $2X^3$ | $5X^3 - x^2$ |

పై పట్టికను పరిశీలించండి.

b. ఒక టీచర్ పది మంది విద్యార్థులను నల్లబల్లపై బహుపదులను వ్రాయవలెను.
i. ఎంతమంది విద్యార్థులు ఘన సమాసములను వ్రాసిరి.
ii. $X^2–2x+1$ అను సమాసమును $(X+1)$ అను సమాసము చేత భాగింపుము. (పాఠం-3 చూడండి)

**2. ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. సంఖ్యారేఖపై O, A, B, C, D, E మరియు F లను గుర్తించుము. అవి వరుసగా 0, 1, 2, 3, -1, -2 మరియు -3లను సూచించును. B వద్ద OB కు లంబంగా $BB^1$-1 యూనిట్‌గా ఉండునట్లు $BB^1$ ను గీయుము. "0" కేంద్రంగా $OB^1$ వ్యాసార్ధంగా ఒక చాపరేఖ గీచిన అది సంఖ్యారేఖను P వద్ద ఖండించిన OP పొడవు ఎంత? (పాఠం-1 చూడండి)

b. ఒక బియర్డ్ బాల్ X నుంచి H కు భాణములతో సూచించినట్లు పోవును. XY మరియు ZH లు సమాంతర బాటలు. అయిన a, b, c, d మరియు e కోణముల విలువలు కనుగొనుము. మీరు ఏవిధంగా కనుగొంటారో కారణములు తెలుపుతూ వివరించండి.



**3. ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

a. చతుర్భుజం ABCD లో AO మరియు BO లు వరుసగా $\angle$A మరియు $\angle$B ల కోణం సమద్విఖండన రేఖలు. అయిన $\angle AOB = \frac{1}{2} [\angle C + \angle D]$ అని ఋజువు చేయండి. (పాఠం-13 చూడండి)




b. $X + \frac{1}{x} = 5$ అయిన $X^3 + \frac{1}{x^3}$ విలువ ఎంత? (పాఠం-3 చూడండి)

**4. ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలతో సమాధానం ఇవ్వండి. (4 మార్కులు)**

a. ఇచ్చిన పటంలో AB||CD. $\angle A = 155^\circ$, $\angle E = 135^\circ$ మరియు $\angle FCD = x^\circ$ అయిన x విలువ ఎంత? (పాఠం-12 చూడండి)




b. ABC త్రిభుజంలో $\angle A = 80^\circ$; $\angle C = 60^\circ$; $\angle B = 2x^\circ$ మరియు $\angle BDC = y^\circ$. BD మరియు CD లు వరుసగా $\angle$B మరియు $\angle$C ల యొక్క కోణ సమద్విఖండన రేఖలు. అయిన x, y విలువలు కనుగొనుము.



**5. ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

a. ఇచ్చిన పటంలో DE||BC మరియు DF||BE. అయినా $^{EF}/_{FB} = {}^{CE}/_{EB}$ అని చూపుము.




b. ఒక వృత్తంలో AB మరియు CD లు జ్యాలు. AB = 6 సెం.మీ. CD = 12 సెం.మీ. మరియు AB||CD. AB, CD ల మధ్యదూరం 3 సెం.మీ. అయిన వృత్త వ్యాసార్థం కనుగొనుము.

**6. ఈ క్రింద ఇచ్చిన రెండు (2) ప్రాజెక్టులలో ఏదైనా ఒకటి తయారు చేయండి. (6 మార్కులు)**

a. మీరు నివసించుచున్న ప్రాంతంలో/ గ్రామములో 50 కుటుంబాలలో కుటుంబసభ్యుల సంఖ్య మరియు ఆ కుటుంబము యొక్క సంవత్సర ఆదాయం గురించి సర్వే నిర్వహించండి.

| **కుటుంబ సంఖ్య** | **కుటుంబంలోని వ్యక్తుల సంఖ్య** | **కుటుంబం యొక్క సంవత్సర ఆదాయం (లక్షలలో)** |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| | | |
| | | |
| 50 | | |

i. కుటుంబ సభ్యుల గురించి మీరు సేకరించిన సమాచారాన్ని పౌన:పున్య పట్టిక రూపంలో వ్రాయండి.

ii. సగటు (Average) కుటుంబ సైజు ఎంత? ఎన్ని కుటుంబాలు సగటు కుటుంబ సైజు కన్నా ఎక్కువ ఉన్నాయి?

iii. చాలా ఎక్కువ సంపాదన కలిగిన 10 కుటుంబాల ఆదాయాన్ని బార్ (Bar Graph) గ్రాఫ్‌గా గీయండి.

b. ఒక భవనం నేల మట్టము నుండి మొదటి అంతస్థు నుండి ఒక చర్చి గోపురం పైభాగమును విడివిడిగా చూచినప్పుడు వరుసగా $60^0$, $45^0$ ల ఊర్ధ్వకోణములుగా గమనించడమైనది. భవనం మొదటి అంతస్థు 5 మీటర్లు ఎత్తులో ఉన్నచో, చర్చి గోపురం ఎత్తును కనుగొనండి? (పాఠం-23)

# శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞానం (212)

## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ట మార్కులు: 20**

**గమనిక:** అన్ని ప్రశ్నలు తప్పనిసరి. ప్రశ్నల పక్కన ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు పేర్కొన్నారు. జవాబు పత్రం మొదటి పేజీలో మీ పేరు, నమోదు సంఖ్యలు, AI పేరు మరియు సబ్జెక్ట్‌ని వ్రాయండి.

**1. కింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి 40-60 పదాలలో సమాధానాలు రాయండి.**

a. కింది మోడల్ థర్మో-ఎలక్ట్రిక్ ఉత్పత్తి ప్రక్రియను ప్రదర్శిస్తుంది. (పాఠం-14 చూడండి)







i. 1గా గుర్తించబడిన పరికరాన్ని గుర్తించి లేబుల్ చేయండి.

ii. మెటల్ షీట్లతో అమర్చిన టెన్నిస్ బంతిని తిప్పారు. కారణం వివరించండి.

iii. ఈ మోడల్ ప్రదర్శించిన సూత్రంపై ఆధారపడే పరికరానికి పేరు పెట్టండి.

iv. విద్యుత్ శక్తిగా మార్చబడుతున్న శక్తి రూపాన్ని స్పష్టం చేయండి.

(లేదా)

b. సునీల్ కారును ఎండలో పార్క్‌చేసి, భద్రత కోసం కారు తలుపులు మరియు కిటికీలను పూర్తిగా మూసివేస్తాడు. కొంతసేపటికి కారు తలుపులు తెరిచినపుడు, బయటి ఉష్ణోగ్రత కంటే కారు లోపల ఉష్ణోగ్రత ఎక్కువగా ఉందని అతను గ్రహిస్తాడు. ఏ వేడి ప్రభావం వల్ల ఇలా జరిగిందో వివరించండి - కారు పూర్తిగా తెల్లటి గుడ్డతో కప్పబడి ఉందనుకోండి, ఆ కారు అంతర్గత ఉష్ణోగ్రతలో ఏదైనా ప్రభావం ఉంటుందా, అవును అయితే, కారణాన్ని వివరించండి. (పాఠం -14 చూడండి)

**2. కింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి 40-60 పదాలలో సమాధానాలు రాయండి:**

a. శీతాకాలంలో, చలి నుండి తప్పించుకోవడానికి అగ్నిని వేడిగా ఉపయోగిస్తారు. చలి వివపరీతంగా ఉండడంతో గదిలోకి ఉష్ణోగ్రత పెరగడానికి శశి గదిలో కట్టెలు వెలిగించి బయటి గాలి గదిలోకి రాకుండా గది కిటికీలు, తలుపులు మూసేస్తాడు - కొంతసేపటి తర్వాత ఊపిరాడనట్లే అనిపించేది. గది కిటికీలు, తలుపులు తెరిచి చూడగా ఊపిరాడక ఉపశమనం కలిగింది. ఈ సంఘటన యొక్క ప్రధాన కారణాన్ని సరిగ్గా వివరించండి. (పాఠం-26 చూడండి)

b. శాస్త్రవేత్తలు సహజంగా సంభవించే ఆక్సిజన్ అణువు యొక్క ద్రవ్యరాశిలో 1/16ని పరమాణు ద్రవ్యరాశిగా ఎంచుకుంటారు. కారణం వివరించండి. (పాఠం-3 చూడండి)

**3. కింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి 40-60 పదాలలో సమాధానాలు రాయండి.**

a. బాక్టీరియల్ కణం మరియు మొక్కల కణం యొక్క రేఖ రేఖాచిత్రాలను గీయండి. ఈ కణాలలో వంశపారంపర్య పదార్థాన్ని తెలియజేసే భాగాన్ని మాత్రమే లేబుల్ చేయండి. (పాఠం-21 చూడండి)

b. జీవం యొక్క మూలానికి సంబంధం ఉన్న శాస్త్రవేత్త పేరు క్రింద ఇవ్వబడింది. జీవిత సిద్ధాంతం ఒయక్క మూలంని ప్రయోగాత్మక సాక్ష్యాన్ని అందించిన శాస్త్రవేత్తను గుర్తించండి. (పాఠం-20 చూడండి)

i. ఎ.వి. ఒపారిన్ ii. స్టాన్లీ మిల్లర్ iii. జె.బి.ఎస్. హల్డేన్ iv. హారోల్డ్ యురే

4. **క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి 100-150 పదాలలో సమాధానాలు రాయండి.**

a. అమృత తన ఇంటి చుట్టుకొలత 48 మీటర్లు ఉన్న చదరపు తోట మధ్యలో కూర్చుంది. ఈ ఉద్యానవనం చుట్టకొలతలో ఎడమవైపున ఒక రహదారి మరియు మరొక వైపు భవనం ఉంది. వీధిలో కొంతమంది పిల్లలు పటాకులు వెలిగించిన కారణంగా శబ్దం వస్తుంది. తోటలో కూర్చున్న అమృతకి ఈ శబ్దం వినిపిస్తుందా లేదా? మీ సమాధానాన్ని కారణంతో వివరించండి. (పాఠం-18 చూడండి)

b. క్రింది కార్యాచరణను గమనించి, ప్రశ్నలకు సమాధానమివ్వండి. (పాఠం-4 చూడండి)

i. వికర్షణ ద్వారా జింక్ యొక్క రెండు స్ఫటికాల మధ్య మార్పు జరుగుతుంది. మార్పును గమనించండి - వ్రాయండి.

ii. ప్రతిచర్యలో ఉష్ణోగ్రతలో మార్పు ఉంది. ఉష్ణోగ్రత మార్పుకు గల కారణాలను వివరించండి.

iii. ఒక గాజు గొట్టం $H_2SO_4$ తో సంబంధంలోకి వచ్చినప్పుడు ప్రతిచర్యలో జరిగే రసాయన మార్పును వివరించండి.

iv. రసాయన చర్యలో ఉత్పత్తి చేయబడిన $H_2$ వాయువును సేకరించే విధానాన్ని వివరించండి.

v. $H_2$ వాయువు నీటిలో ద్రావణీయత మరియు కరగని స్థితి యొక్క ప్రభావాన్ని వివరించండి.

vi. గాలి బరువుగా ఉందా లేదు $H_2$ వాయువు ఉందా అనే విషయాన్ని కారణాన్ని వివరించండి.

5. **క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి 100-150 పదాలలో సమాధానాలు వ్రాయండి:**

a. క్రింది ప్రకటనలను కారణంతో సమర్థించండి

i. వివిధ రకాల పవర్ ప్లాంట్ల కోసం వివిధ రకాల టర్బైన్ నిర్మాణాలు ఉన్నాయా

ii. అణు విద్యుత్ ప్లాంట్లలో విచ్ఛిత్తి ప్రక్రియను నియంత్రించటం ఖచ్చితంగా అవసరమా.

iii. జలవిద్యుత్ శక్తి, సౌరశక్తి మరియు పవనశక్తిని పునరుత్పాదన శక్తి అంటారు.

iv. సోలార్ ఫోటోవోల్టాయిక్ సెల్‌లను ఉపయోగించి mW నుండి MW వరకు శక్తిని ఉత్పత్తి చేయడం సాధ్యమేనా. (పాఠం-12 చూడండి)

b. ఆధునిక సింథటిక్ థియరీ ఆఫ్ ఎవల్యూషన్ ప్రకారం, కిందివాటి నుండి సహజ ఎంపిక యొక్క అర్థాన్ని వివరించండి మరియు మీ సమాధానాన్ని సమర్థించండి.

i. సర్వైవల్ ఆఫ్ ఫిటెస్ట్

ii. జీవి పుట్టుక

iii. అనుకూలమైన ప్రయోజనంతో మార్చబడిన జన్యువుల గరిష్టతరం

iv. పారిశ్రామిక మెలనిజం (పాఠం-20 చూడండి)

6. **క్రింది ఇవ్వబడిన ప్రాజెక్ట్ నుండి ఏదైనా ఒకదాన్ని సిద్ధం చేయండి:**

a. మీ ప్రాంతాన్ని సందర్శించి, కింది వస్తువులను సేకరించండి. (పాఠం-4 చూడండి)

i. రాగి తీగ ii. సల్ఫర్ iii. అల్యూమినియం షీట్ iv. ఇనుప మేకు v. అయోడిన్ క్రిస్టల్

**కింది వాటికి సమాధానం ఇవ్వండి:**

a. ఈ క్రింద ఇవ్వబడిన లోహాలు మరియు అలోహాలుగా వర్గీకరించండి

  i. ఇనుప మేకుపై గోధుమ రంగు పూత ఏర్పడుతుంది. కారణం వివరించండి

  ii. మంచి ఉష్ణవాహకాలను గుర్తించండి మరియు వాహకతను నిర్వచించండి

  iii. నీటితో లోహాల ప్రతిచర్యను వ్రాయండి

  iv. నీటితో అలోహాల ప్రతిచర్యలను వ్రాయండి

b. పునీత్ మరియు అతని స్నేహితుడు రోడ్డుపై మోటార్ బైక్ నడుపుతుంటే, వేర్వేరు సమయాల్లో రెండు మోటార్ బైక్‌లు వేర్వేరు స్థానాల్లో కనిపించడం మీరు గమనించవచ్చు. ఒక్కోదానికి ఐదు సమయ వ్యవధిలో ఐదు స్థానాలను గమనించండి.

  i. ఏకరీతి కదలిక కోసం స్థాన సమయ గ్రాఫ్‌ను గీయండి

  ii. ఏకరీతి కాని చలనం కదలిక కోసం స్థాన సమయ గ్రాఫ్‌ను గీయండి

  iii. స్థాన సమయ గ్రాఫ్ నుండి వేగాన్ని లెక్కించండి

  iv. మీరు మరియు మీ స్నేహితుడు ప్రయాణించిన దూరాన్ని 10 నిమిషాలలో లెక్కించండి

  v. ఎవరి వేగం ఎక్కువగా ఉందో పరిశీలించండి? (పాఠం-9 చూడండి)

# సోషల్ సైన్స్ (213)
## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**సూచన:** i. అన్ని ప్రశ్నలకు సమాధానము రాయవలెను. ప్రతీ ప్రశ్నకు ఎదురుగా మార్కులు ఇవ్వబడ్డాయి.

ii. జవాబు పత్రము మొదటి పేజీలో మీ పేరు ఎన్‌రోల్‌మెంట్ నంబరు, అధ్యయన కేంద్రము పేరు, వివరాలను స్పష్టంగా రాయండి.

1. **ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**
   a. మధ్య భారతదేశ చరిత్రకు సంబంధించిన ఏవైనా రెండు భౌతిక అవశేషాలను గుర్తించండి. అవి మధ్య భారత చరిత్రను తెలుసుకొనుటకు ఎలా సహాయపడతాయో తెల్పండి. (పాఠం-2)
   b. మనదేశంలో జైనమతము, బౌద్ధమతము ఉదయించుటకు గల ఏవైనా రెండు కారణాలు తెల్పండి. (పాఠం-1)

2. **దిగువనీయబడిన వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**
   a. మానవుని మనుగడకు జీవవైవిధ్యము అతి మహత్వపూర్ణమైనది. ఏవైనా రెండు విషయాలను దీనికి అనుకూలంగా చర్చించండి. (పాఠం-11)
   b. అతివేగంగా పెరుగుతున్న నగరీకరణ వల్ల చాలా దుష్పరిణామాలు ఏర్పడతాయి. ఏవైనా రెండు కారణాలను తెలుపుతూ జవాబిమ్ము. (పాఠం-140

3. **ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**
   a. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయం యొక్క ప్రాముఖ్యతను తెల్పండి. (పాఠం-22)
   b. జాతీయ సమైక్యతను పెంపొందించే ఏవైనా రెండు కారకాలను తెల్పుము. (పాఠం-24)

4. **దిగువనీయబడిన ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**
   a. మధ్యకాలీన భారతచరిత్రలో సిక్కుమతము, ఇస్లాము మతాలు ఉద్భవించాయి. ఈ మతాలు అప్పటి సమాజాన్ని ఎలా ప్రభావితం చేశాయి? వివరించండి. (పాఠం-2)
   b. భారతదేశంలో గల విభిన్న వ్యవసాయ పద్ధతులను తెల్పుము. నీ విశ్లేషణ ఆధారంగా ఏరకమైన పద్ధతులు మీ ప్రాంతానికి అనుకూలంగా ఉంటాయో తెల్పుము. అందుకు గల కారణాలను వివరింపుము. (పాఠం-12)

5. **దిగువనీయబడిన ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**
   a. 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 పంచాయత్ రాజ్ వ్యవస్థపై ఎలా ప్రభావం చూపిందో వివరింపుము. (పాఠం-18)
   b. భారత రాజ్యాంగము యొక్క ఉపోద్ఘాతంలో తెల్పిన ముఖ్యమైన విలువల యొక్క వివరాలను తెల్పండి. (పాఠం-15)

6. **ఏదైనా ఒక ప్రాజెక్టును తయారుచేయండి. (6 మార్కులు)**
   a. మీరు నివసిస్తున్న ప్రాంతంలో గల ఏవైనా 1000 గృహాల సర్వే చేయండి. దిగువనీయబడిన మూడు ఏజ్‌గ్రూప్‌లలో లింగ నిష్పత్తి (సెక్స్ రేషియో) కనుక్కొనండి. ఆ సర్వేను దిగువనీయబడిన టేబుల్ () ప్రకారం చేయండి.

| క్రమ సంఖ్య | ఏజ్ గ్రూప్స్ వివరాలు | పురుషులు (సంఖ్య) | స్త్రీలు (సంఖ్య) | మొత్తం శాతం | | (లింగ నిష్పత్తి) SEX RATIO సెక్స్‌రేషియో (లింగానుపాతం) |
|---|---|---|---|---|---|---|
| | | | | పురుషులు | స్త్రీలు | |
| 1. | 0-14 | | | | | |
| 2. | 15-59 | | | | | |
| 3. | 60+ | | | | | |

పట్టికలో ఇవ్వబడిన సమాచారం ఆధారంగా గ్రూపుల యొక్క సెక్స్‌రేషియో కనుక్కొనండి. ఈ గ్రూపుల ఆధారంగా సెక్స్‌రేషియో ధోరణి ఎలా ఉందో తెల్పండి. అది పెరుగుతున్నదా? తగ్గుతున్నదా? సమాజం దాని ప్రభావం ఎలా ఉంటుంది. ఈ సమాచారం ఆధారంగా లింగ నిష్పత్తి రిపోర్టు తయారు చేయండి. (పాఠం-14)

b. మీ ఇరుగు పొరుగులో గల ఏవైనా 10 కుటుంబాల సర్వే చేయండి. ఈ రెండు సూచికలు (లిస్ట్) తయారు చేయండి.

   i. ఎన్నికలకు సంబంధించిన చింతలను భారతదేశంలో గల చింతల యొక్క సూచి,

   ii. ఎన్నికలకు సంబంధించిన ఏఏమార్పులు కోరుతున్నారో సూచించండి. (పాఠం-22)

# అర్థశాస్త్రము (214)
## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**గమనిక:** i. అన్ని ప్రశ్నలు తప్పనిసరి. ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ఒకే ప్రదేశంలో ఇవ్వబడినవి.
ii. మీ యొక్క నమోదు చేసుకొన్న నంబరు, పేరు, విషయం మొదటి పేజీలో పై భాగ్గములో వ్రాయుము.

**1. ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. (2 మార్కులు)**

a. ''వనరుల అధిక దుర్వినియోగం ''దృష్ట్యా అర్థశాస్త్రమును స్థిరమైన అభివృద్ధి (Sustainable Development) ఆధారంగా నిర్వచించడం జరిగింది'' ఈ ప్రతిపాదనను సరియైన ఉదాహరణ ద్వారా వివరించుము. (పాఠం-1)

(లేదా)

b. ''మానవ కోర్కెలు అనంతాలు మరియు వివిధ రకాలు. ఒక కోర్కెను తృప్తి పరచగానే మరొకటి జనించును''. ఈ ప్రతిపాదన ఆధారంగా అవసరాల యొక్క లక్షణాల జాబితా తయారుచేయుము. (పాఠం-2)

**2. ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి (2 మార్కులు)**

a. ''ఈ రోజుల్లో ప్రపంచంలోని అనేక దేశాలు లాభాలు మరియు సామాజిక శ్రేయస్సు సిద్ధాంత దృష్ట్యా వీటినిపెంచే ఆర్థికవ్యవస్థను అనుసరిస్తున్నాయి''. ఈ ప్రతిపాదన ఆధారంగా ఆర్థిక వ్యవస్థల లక్షణాల జాబితాను తయారుచేయుము. (పాఠం-4)

(లేదా)

b. ''ఆర్థిక వ్యవస్థలో వనరుల పెరుగుదల మానవ అవసరాల పెరుగుదలను తీర్చేదిగా మరియు కేంద్ర ఆర్థిక సమస్యలు తీర్చడానికి అనుగుణంగా ఉంటుంది''. ఈ ప్రతిపాదనను సరియైన ఉదాహరణ ద్వారా వివరించుము. (పాఠం-5)

**3. ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి (2 మార్కులు)**

a. ''మార్కెట్‌లో వస్తువుధర నిర్ణయించడంలో డిమాండ్ మరియు సప్లయ్ ప్రముఖపాత్రను వహిస్తాయి.'' ఈ ప్రతిపాదనను సరియైన పటము సహాయంతో పరిశీలించుము. (పాఠం-11)

(లేదా)

b. ''ఆన్‌లైన్ షాపింగ్ (Online Shopping) వినియోగదారులకు చాల ప్రాముఖ్యం అయింది.'' ఈ ప్రతిపాదన దృష్ట్యా సరియైన ఉదాహరణల ద్వారా Online Shopping ప్రాముఖ్యత పెరగడానికి గల కారణాలను గుర్తించండి. (పాఠం-12)

4. **ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 100-150 పదాలలో సమాధానం ఇవ్వండి. (4 మార్కులు)**

   a. ''మద్ధతు ధర ప్రభుత్వానికి ఉత్పత్తిదారుల అభిరుచులను పరిరక్షించడానికి ఒక పరికరము, ముఖ్యంగా రైతులు''. ఈ ప్రతిపాదనను పటము సహాయంతో వివరించుము. (పాఠం-13)

   b. మీ ప్రాంతంలో ఉన్న భీమా కంపెనీ సందర్శించండి. భీమాపాలసీ తీసుకొనడానికి అవసరమైన ప్రక్రియను ఆ శాఖ యొక్క కార్యనిర్వహణ అధికారి (Executive Officer) ద్వారా తెలుసుకొని, క్లుప్తంగా నివేదికను తయారు చేయుము. (పాఠం-16)

5. **ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 100-150 పదాలలో సమాధానం ఇవ్వండి. (4 మార్కులు)**

   a. పరిపూర్ణ పోటీ మార్కెట్ మరియు ఏకస్వామ్య మార్కెట్ మధ్యగల తేడాలను వివరించుము. (పాఠం-12)

   (లేదా)

   b. ''స్వాతంత్ర్యమునకు పూర్వముతో పోలిస్తే భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇటీవల కాలంలో విశేషమైన పురోగతి సూచిస్తోంది.'' ఈ ప్రతిపాదనను ఈ క్రింది లక్షణాల ఆధారంగా న్యాయం (Justify) చేయండి. (పాఠం-19)

   i. అల్ప తలసరి ఆదాయం
   ii. అధిక జనాభా విజృంభణ
   iii. పేదరికం యొక్క ఉనికి
   iv. సాంకేతిక పరిజ్ఞానం

6. **ఈ క్రింద ఇవ్వబడిన సమాచారం ఆధారంగా ఏదైనా ఒక్కదానిపై ప్రాజెక్టు తయారుచేయుము. (6 మార్కులు)**

   a. భారతదేశం విశాలదేశం. జనాభాలో అధికశాతం గ్రామాల్లో నివసిస్తు, నిరుద్యోగం మరియు పేదరికం కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2005 సంగలో అమలు చేయబడ్డ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) ఈ సమస్యల పరిష్కారానికి ఒక ఆశాకిరణం అయ్యింది. ఒక ప్రాజెక్టు తయారు చేయడం ద్వారా ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో 2005 - వీ+చీ=జు+గా ఔచిత్యంను నిరూపించండి. (పాఠం-21)

   (లేదా)

   b. ''ప్రాథమిక మరియు మాధ్యమిక విద్య కోసం పథకాలు'' పై ఈ క్రింది అంశాల ఆధారంగా సంక్షిప్త ప్రాజెక్టును తయారుచేయుము. (పాఠం-21)

   i. పాఠశాలలో సర్వశిక్షా అభియాన్ జాతీయ మధ్యాహ్న భోజన పథకం
   ii. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్
   iii. ద్వితీయ దశలో వికలాంగులకు సమగ్ర విద్య
   iv. సంస్కార్ భారత్

# బిజినెస్ స్టడీస్ (215)
## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**సూచన:** i. అన్ని ప్రశ్నలు తప్పనిసరి. ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు, ప్రశ్నలకు కుడివైపు ఇవ్వబడినాయి.
ii. మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు AI పేరు మరియు సబ్జెక్ట్ పేరు, సమాధాన పత్రము మొదటి పేజీలో వ్రాయండి.

**1. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. "వర్తకానికి, రవాణా సదుపాయాలు సహాయకారి" - ఈ ప్రతిపాదనను మీ సొంత వాక్యాలలో వివరించండి.

b. భారీ వస్తువులు మరియు యంత్రాల వ్యాపారాన్ని నిర్వహిస్తున్న మిస్ షబీనా, తన వ్యాపారాన్ని వివిధ రాష్ట్రాలకు విస్తరించాలనుకుంటున్నారు. ఇందుకు అనువైన రవాణా సదుపాయాన్ని, దానివల్ల కలిగే లాభాలతో సహా సూచించండి.

**2. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. ఎ.బి.సి. కంపెనీ తరచుగా తమ సరుకులను రొమేనియాకు రవాణా చేస్తుంది. ఈ సరుకులను రొమేనియాలో నిల్వచేసి, అక్కడి స్థానిక వినియోగదారులకు విక్రయించుటకు, గిడ్డంగి సౌకర్యము కలదు. రొమేనియా దేశంలోనికి సరుకుల ప్రవేశంపై ఎ.బి.సి. కంపెనీ, కస్టమ్స్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. ఏరకమైన గిడ్డంగి కస్టమ్స్ డ్యూటీ చెల్లింపులను నిర్వహిస్తుందో వివరించండి.

(లేదా)

b. ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న నానమ్మ తాతలకు, మీ స్నేహితుడు డబ్బులు పంపించాలనుకుంటున్నారు. డబ్బులు పంపడానికి అందుబాటులో ఉన్న వివిధ మార్గాలేవి?

**3. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. "ప్రైవేటు నిర్వాహకులు" కూడా కొరియర్ సేవలు అందిస్తున్నారు. ఏవైనా రెండు ప్రైవేటు కొరియర్ సేవల సంస్థల పేర్లు తెలుపుతూ, ప్రైవేటు కొరియర్ సంస్థలకు మరియు పోస్టాఫీసు కొరియర్ సేవలకు గల ఏవైనా రెండు ముఖ్యమైన తేడాలను తెలుపండి.

b. వాల్యూ చెయిన్ పద్ధతిలో, BPO పై షిఫ్టు KPO - ఈ నివేదికతో మీరు ఏకీభవిస్తారా వివరించండి.

**4. క్రింది వానిలో ఏదైనా ఒకదానికి 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

a. వస్తువుల కొనుగోలు మరియు అమ్మకం ప్రక్రియలో, ప్రతి వ్యాపార సంస్థ పాల్గొంటుంది. ఈ "అమ్మకం" మరియు "కొనుగోలు" అనే భావనలను, మీ సొంత వాక్యాలలో, ఉదాహరణలతో సహా వివరించండి.

b. రాకేష్ అనునతడు, తన జీవితంలో విజయవంతమైన విక్రేత కావాలనుకుంటున్నాడు. సాధారణంగా ప్రతి విక్రేతలో ఉండాల్సిన లక్షణాలను, అతనికి వివరించండి.

5. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)

a. కౌషిక్ అను నతడు ఒకే భవనంలో, ఎక్కువ రకాల వస్తువులతో పెద్ద ఎత్తున రిటేల్ వ్యాపారాన్ని నిర్వహించాలనుకుంటున్నారు. ఈ కోవకు చెందిన రకరకాల స్టోర్స్ గురించి ఉదాహరణలలో సహా వివరించండి.

b. సరుకుల సరఫరా తగ్గితే, మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయని మీకూ తెలుసు. అదే విధంగా ఉత్పత్తి మరియు సరఫరా పెరిగితే, సరుకుల ధరలు తగ్గుతాయి. మార్కెట్లో సమంజసమైన ధరలను ఏ విధంగా నిర్వహించవచ్చో విశ్లేషించండి.

6. క్రింద ఇచ్చిన ప్రాజెక్టులలో ఒకదానిని తయారుచేయండి. (6 మార్కులు)

a. కిరాణా దుకాణం నిర్వహిస్తున్న శ్రీమతి XYZ, తన సరుకుల అమ్మకాన్ని పెంచాలనుకుంటున్నారు. సరుకుల అమ్మకాలు పెంచడానికి, అమ్మకం ప్రమోషన్ అవసరం అని మీరు భావిస్తున్నారా? మీ సమాధానం ఔను అయితే, దానిని వివరించండి.

b. ఏదైనా ఒక వార్తాపత్రికను చదివి, అందులోని వ్యాసాలు మరియు ప్రకటనల ద్వారా, ఇంటర్నెట్‌లో అమ్మే వస్తువుల గురించి కనుగొనండి. ఇంటర్నెట్ షాపింగ్ ద్వారా కలిగే ప్రయోజనాలను మరియు ఇబ్బందులను తెలియజేయండి.

# గృహ విజ్ఞానం (216)

## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**గమనిక:** i. అన్ని ప్రశ్నలకు తప్పనిసరి ప్రశ్నలకు పక్కన ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ఇస్తారు.

ii. జవాబు పత్రం మొదటి పేజీలో మీపేరు, నమోదు సంఖ్యలు, AI పేరు మరియు సబ్జెక్ట్‌ను వ్రాయండి.

**1. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. (2 మార్కులు)**

a. "ఆరోగ్యమే సంపద". అనే సాధారణ సామెత ఉంది. మంచి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ రెండు కారణాలను చూపడం ద్వారా దానిని సమర్థించండి. (పాఠం-7 చూడండి)

b. సామాజిక ఆరోగ్యం మంచి ఆరోగ్యం యొక్క ముఖ్యమైన కోణమని మీరు భావిస్తున్నారా? మంచి సామాజిక ఆరోగ్యాన్ని ప్రతిబింబించే లక్షణాలను పేర్కొనండి. (పాఠం-7 చూడండి)

**2. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. మీ ఇంటిని విమర్శనాత్మకంగా పరిశీలించండి. మరియు ప్రమాదాలు సంభవించే రెండు సంభావ్య మండలాలను గుర్తించండి. (పాఠం-13 చూడండి)

b. వంట చేసే సమయంలో బట్టలకు మంటలు అంటుకోవడం తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అటువంటి ప్రమాదాలను నివారించేందుకు ఏవైనా రెండు సరైన మార్గాలను పేర్కొనండి. (పాఠం-13 చూడండి)

**3. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. బేబీ రత్నకు 8 నెలల వయస్సు ఉంది. ఈ దశలో పరిపక్వత కారణంగా ఒక కార్యాచరణను మరియు అభ్యాసం కారణంగా ఒక కార్యాచరణను పేర్కొనండి. (పాఠం-18 చూడండి)

b. వారసత్వంగా వచ్చిన రెండు లక్షణాలు మరియు పర్యావరణం నుండి మీరు నేర్చుకున్న రెండు లక్షణాలను జాబితా చేయండి. (పాఠం-18 చూడండి)

**4. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలతో సమాధానం ఇవ్వండి. (4 మార్కులు)**

a. ఫైబర్‌ను చూడడం మరియు అనుభూతి ద్వారా గుర్తించవచ్చు. కింది ఫైబర్‌లను నిర్వహించడానికి అవసరమైన ప్రదర్శన, స్పర్శ మరియు సంరక్షణ జాబితాను రూపొందించండి. (పాఠం-10 చూడండి)

i. ప్రత్తి ii. ఉన్ని iii. పట్టు iv. నైలాన్

b. నేయడం అంటే ఏమిటి? నేత యొక్క రెండు లక్షణాలను వ్రాయండి. అల్లడం నుండి నేయడం ఎలా భిన్నంగా ఉంటుంది? (పాఠం-10 చూడండి)

**5. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

a. మానవ వనరులు మానవేతర వనరుల నుండి ఎలా భిన్నంగా ఉంటాయి? మీరు కలిగి ఉన్న రెండు మానవ మరియు మానవేతర వనరులను జాబితా చేయండి. వనరులను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలో మీ స్నేహితుడికి రెండు చిట్కాలు ఇవ్వండి. (పాఠం-14 చూడండి)

b. మీరు కుటుంబం కోసం ఒక హిల్ స్టేషన్‌కు ట్రిప్ ప్లాన్ చేయాలి. నిర్వహణ యొక్క నాలుగు దశలను ఉపయోగించి, మీరు తీసుకునే చర్యలను జాబితా చేయండి. (పాఠం-14 చూడండి)

**6. క్రింద ప్రశ్నలలో దేనికైనా 500 పదాలలో వివరంగా సమాధానం రాయండి. (6 మార్కులు)**

a. ఈ ప్రశ్నలకు సమాధానమివ్వడం ద్వారా మీ జీవితంలో ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించండి.

   i. జీవితాన్ని నిలబెట్టడానికి ముఖ్యమైన ఆహారం యొక్క ఏవైనా రెండు విధులు మరియు మన శరీరానికి అవసరమైన ఏవైనా రెండు స్థూల పోషకాల లక్షణాలు.

   ii. రోజుకు ఐదు ఆహార సమూహాల భోజనాన్ని ఉపయోగించి మీ కోసం ఒకరోజు ఆహార ప్రణాళికను రూపొందించండి. (పాఠం 2 & 3 చూడండి)

b. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలను గమనించండి.

   i. పిల్లల శారీరక అభివృద్ధికి చాలా ముఖ్యమైనవిగా మీరు భావించిన ఏవైనా నాలుగు కారకాల ప్రభావాన్ని వివరంగా వివరించండి.

   ii. మీ అభిప్రాయం ప్రకారం, వంశపారంపర్యత లేదా పర్యావరణం వంటి వ్యక్తిగత వ్యత్యాసాలను కలిగించడానికి ఏది ముఖ్యమైనది? ఉదాహరణలు ఇవ్వడం ద్వారా వివరించండి. (పాఠం-18 చూడండి)

# మనో విజ్ఞాన శాస్త్రం (222)
## ట్యూటర్ మార్క్ అసైన్‌మెంట్

**గరిష్ట మార్కులు: 20**

1. అ. వివిధ కారకాలు అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. ఒక వ్యక్తి యొక్క మొత్తం అభివృద్ధిని ప్రభావితం చేసే కనీసం రెండు అంశాలను వివరించండి. (పాఠం-9 చూడండి)

   ఆ. పేదరికం కొన్ని భయంకరమైన పరిణామాలను కలిగి ఉన్నందున దాదాపు ప్రతి సమాజానికి ప్రధాన ఆందోళనలలో ఒకటి. సమాజంలో ఉన్న వివిధ రకాల పేదరికంపై దృష్టి సారించండి. (పాఠం-16 చూడండి)

2. అ. యోగాకు సంబంధం లేని జీవిత రంగం లేదు. జీవితంలోని వివిధ రంగాలలో యోగా యొక్క అనువర్తనాలను గుర్తించండి. (పాఠం-25 చూడండి)

   ఆ. మీ పరిసరాలలో ప్రత్యేక శిక్షణను అందించే స్థానిక / రాష్ట్ర / జాతీయ సంస్థలను గుర్తించండి మరియు వాటిని క్రింద ఇవ్వబడిన పట్టికలో వర్గీకరించండి. (పాఠం-21 చూడండి)

| క్రమ సంఖ్య | సంస్థ రకం | స్థానిక | రాష్ట్ర | జాతీయ |
|---|---|---|---|---|
| 1. పాలిటెక్నిక్ | | | | |
| 2. సంబంధిత సంస్థ | | | | |
| 3. వృత్తిపరమైన సంస్థ | | | | |
| 4. హస్తకళ శిక్షణ సంస్థ | | | | |
| 5. వాణిజ్య సంస్థ | | | | |
| 6. ప్రత్యేక సంస్థ | | | | |

3. అ. పతంజలి యోగా యొక్క ఎనిమిది సూత్రాలను యోగాకు అంతర్గత మరియు బాహ్య సహాయాలుగా విభజించారు. యోగాకు అంతర్గత మరియు బాహ్య సహాయాలను గుర్తించండి. (పాఠం-25 చూడండి)

   ఆ. భావోద్వేగాలు నిరంతరమైనవి. మనం జీవితంలో సానుకూల మరియు ప్రతికూల భావోద్వేగాలను ఎదుర్కొంటాము. కానీ సానుకూల భావోద్వేగాలు మనకు మరింత ఎక్కువగా కావాలి. మేము సానుకూల భావోద్వేగాలను ఎందుకు కోరుకుంటున్నాము అని వివరించండి. తగిన కారణాలతో మీ సమాధానానికి మద్దతు ఇవ్వండి. (పాఠం-17 చూడండి)

4. అ. మనుషులుగా మన చుట్టూ జరుగుతున్న వివిధ సంఘటనల వెనుక గల కారణాలను తెలుసుకోవడానికి మన ఉత్సుకత మనల్ని పురికొల్పుతుంది. రోజువారీ జీవితంలోని ఉదాహరణలను ఉపయోగించి, ప్రవర్తనపై సామాన్యుని అవగాహన నుండి మనస్తత్వ శాస్త్రాన్ని ఏది భిన్నంగా చేస్తుందో వివరించండి? (పాఠం-1 చూడండి)

ఆ. ప్రపంచంలోని అన్ని అన్వేషనలు మరియు ఆవిష్కరణలకు సృజనాత్మకత తల్లి.'' ''ఆర్కిమెడిన్ ప్రిన్సిపల్'' కథను అన్వేషించండి మరియు ఈ ఆవిష్కరణలో సృజనాతక్మత యొక్క దశలను గుర్తించండి. (పాఠం-7 చూడండి)

5. అ. మీరు భాగమైన సమూహాలను గుర్తించండి మరియు ఈ సమూహాల జాబితాను రూపొందించండి. ఈ సమూహాలు ఒకదానికొకటి ఎలా విభిన్నంగా ఉంటాయి మరియు సభ్యునిగా మీ సహకారం ఈ ప్రతి గ్రూపులో ఎలా విభిన్నందా ఉందో వివరించండి. (పాఠం-13 చూడండి)

ఆ. మన శరీరం మరియు మనస్సు మొత్తం రెండు భాగాలు. శరీరం ఆరోగ్యంగా ఉంటే, మనస్సు కూడా ప్రకాశవంతంగా, అప్రమత్తంగా, ఉత్సాహంగా ఉంటుంది మరియు దీనికి విరుద్ధంగా ఉంటుంది''. మనస్సు-శరీర సంబంధం యొక్క స్వభావంపై వ్యాఖ్యానించండి మరియు ఆరోగ్యకరమైన శరీర మనస్సు సంబంధాన్ని కొనసాగించడానికి కనీసం మూడు మార్గాలను సూచించండి. (పాఠం-24 చూడండి)

6. అ. పేజీ నెం. 56 యందు, డిజిట్ స్పాన్ టెస్ట్ ఇవ్వబడింది (కార్యకలాపం 1). కనీసం ఏడుగురు వ్యక్తులపై ఈ పరీక్షను నిర్వహించి, సమాచారాన్ని నమోదు చేయండి. సేకరించిన సమాచారానికి మ్యాజిక్ నంబర్ 7-+ సరైనదేనా? మేజిక్ సంఖ్య సిద్ధాంతం వెలుగులో సేకరించిన సమాచార స్వభావంపై వ్యాఖ్యానించండి. (పాఠం-6 చూడండి)

ఆ. మీ నివాస ప్రాంతంలో, యోగా శిబిరం నిర్వహించబడుతోంది. ''అతీంద్రియ ధ్యాన సాధన'' అంశంపై అవగాహన కల్పించడానికి మీరు వక్తగా ఆహ్వానించబడ్డారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి సమాచారం మరియు సులభంగా అర్థమయ్యేలా ఇచ్చిన అంశం కోసం ప్రసంగాన్ని సిద్ధం చేయండి. (పాఠం-27 చూడండి)

# భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయము (223)
## ట్యూటర్ మార్క్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

సూచన:
i. అన్ని ప్రశ్నలను ప్రయత్నించండి. ప్రతి ప్రశ్నకు జవాబులు వాటికెదురుగా ఇవ్వబడ్డాయి.
ii. జవాబు పత్రము మొదటి పేజీలో మీ పేరు ఎన్‌రోల్‌మెంట్ నంబర్, అధ్యయన కేంద్రము పేరు మరియు సబ్జెక్టులను రాయండి.

**1. క్రింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు 40-60 పదాలలో రాయండి. (2 మార్కులు)**

a. సాంస్కృతిక గుర్తింపు విషయాన్ని తెల్పండి. (పాఠం-2)

b. ప్రాచీనకాలంలో నలంద విశ్వవిద్యాలయం గొప్ప అధ్యయన కేంద్రంగా ఎలా అభివృద్ధి చెందింది? (పాఠం-6).

**2. దిగువన ఇవ్వబడిన వాటిలో ఒకదానికి 40-60 పదాలలో జవాబు రాయండి. (2 మార్కులు)**

a. సుతి మరియు స్మృతిలలో గల భేదాలను తెల్పండి. (పాఠం-8)

b. మధ్యకాలీన సమయంలో జరిగిన భక్తి ఆంధోళనను గురించి క్లుప్తంగా రాయండి. (పాఠం-9)

**3. క్రింది వాటిలో ఒకదానికి జవాబు 40-60 పదాలలో రాయండి. (2 మార్కులు)**

a. ఢిల్లీ సుల్తానుల పరిపాలనలో జరిగిన కట్టడాల నిర్మాణాన్ని గురించి క్లుప్తంగా రాయండి. (పాఠం-13)

b. ప్రాచీన భారతకాలంలో గణిత క్షేత్రంలో జరిగిన ఏవైనా మూడు వికాసాలను తెల్పండి. (పాఠం-14)

**4. దిగువనీయబడిన ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి జవాబు 100-150 పదాలలో రాయండి. (4 మార్కులు)**

ల) ఖగోళశాస్త్ర వికాసానికి ఆర్యభట్టు చేసిన సేవలను తెల్పండి. (పాఠం-15)

మ) మధ్యకాలీన భారతదేశ చరిత్రలో జరిగిన భక్తి ఆంధోళనలను వివరించండి. (పాఠం-9)

**5. దిగువనీయబడిన ప్రశ్నలలో ఒకదానికి జవాబు 100-150 పదాలలో రాయండి. (4 మార్కులు)**

a. నేటి సమాజంలో, సమాజ నిర్మాణంలో "స్త్రీల సమానత్వము"ను చర్చించండి. (పాఠం-20)

b. సహజీవనము చేయుట అనేది భౌగోళిక, రాజకీయ హద్దులకే పరిమితం కాలేదు. చర్చించండి. (పాఠం-2)

**6. దిగువనీయబడిన ప్రాజెక్టులలో ఏదైనా ఒకటి చేయండి. (6 మార్కులు)**

a. మీ ఏరియాలో సక్రమంగా ఉన్న వేర్వేరు విషయాల సంస్థలను తెల్పండి. ప్రతి సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, విధులు తెలుసుకోండి. వాటిని దిగువనీయబడిన పట్టికలో లాగా తయారుచేయండి. ఏ సంస్థలో నీవు చేరాలనుకుంటున్నావు? ఎందుకు?

| క్రమసంఖ్య | సంస్థ పేరు | ముఖ్య ఉద్దేశ్యాలు | విధులు |
|---|---|---|---|
| | | | |

b. దిగువనీయబడిన టేబుల్ ఆధారంగా వేద, వైదిక సాహిత్య విషయాలపై సమాచారమివ్వండి.

| క్రమ సంఖ్య | గ్రంథము పేరు | సమయం | ప్రతిపాదించిన విషయాలు |
|---|---|---|---|
| | | | |

# అకౌంటెన్సీ (224)
## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**సూచన:** i. అన్ని ప్రశ్నలు తప్పనిసరి. ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు, ప్రశ్నకు కుడివైపు ఇవ్వబడినాయి.

ii. మీ పేరు, ఎన్‌రోల్‌మెంటు నంబరు AI పేరు మరియు సబ్జెక్ట్ పేరు, సమాధాన పత్రము మొదటి పేజీలో వ్రాయండి.

**1. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. వ్యాపార మరియు వ్యాపారేతర వ్యవహారాల గురించి రెండు ఉదాహరణల చొప్పున తెలుపండి.

b. మూలధన రిజర్వును దేనికి వినియోగిస్తారో తెలుపండి.

**2. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. ఒక నెలకు సంబంధించిన ''అమ్మకాల చిట్టాను'', ఊహించిన వివరాలతో తయారుచేయండి.

b. ''ఏర్పాటు''ను, ఏ ఉద్దేశ్యానికి తయారుచేస్తారో తెలుపండి.

**3. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. మీ స్నేహితునితో చర్చించి, గత నెలలో మీరు చేసిన పొదుపులను, ''రిజర్వులు'' మరియు ''ఏర్పాట్లు'' గా విభజించి అందుకు గల కారణాలను వివరించండి.

b. ''వ్యాపార సంస్థ కలిగి ఉన్న ఆస్తులన్నీ, యజమాని లేదా బయటి వ్యక్తులు సమకూర్చినవే'' - ఈ వాక్యాన్ని ఏవేని నాలుగు ఉదాహరణల ద్వారా సమర్థించండి.

**4. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

ల) నీవు ఒక కిరాణా దుకాణం యజమానిగా భావించి, ఒక వారంలో కొనుగోలు చేసిన మరియు అమ్మిన వస్తువుల నివేదికను తయారుచేసి, ఈ వ్యవహారాలను సరియైన పుస్తకంలో నమోదు చేయండి.

మ) రెండు వేర్వేరు సంస్థలకు చెందిన ఇద్దరు ఉద్యోగులతో చర్చించి, అకౌంటింగ్ వల్ల వారికి ఏవిధంగా ఉపయోగమో తెలుపండి.

**5. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

a. ఈ క్రింది వివరాలతో, అకౌంటింగ్ ఈక్వేషన్‌ను తయారుచేయండి.

i. శివాని, ₹ 16,00,000లతో వ్యాపారాన్ని ప్రారంభించెను.

ii. ఆమె, ₹ 1,60,000లతో ఫర్నీచర్ కొనుగోలు చేసారు.

iii. ఆమె చెల్లించిన అద్దె ₹ 16,000

iv. ఆమె, ₹ 2,40,000 విలువైన సరుకులను అరువుపై కొనుగోలు చేసారు.

v. ఆమె, ₹ 1,60,000 విలువైన సరుకులను, ₹ 4,00,000లకు అమ్మకం చేసారు.

b. రాబర్ట్ అనునతడు, ₹ 1,00,000 నగదుతో వ్యాపారాన్ని, జనవరి 1, 2011న ప్రారంభించి, అదే రోజున ₹ 20,000 లతో ABC బ్యాంకులో ఖాతా తెరిచాడు. జనవరి, 2011కు సంబంధించిన క్రింది వ్యవహారాలను చిట్టా పుస్తకంలో నమోదు చేసి, ఆవర్జాను తయారుచేయండి.

| | | | |
|---|---|---|---|
| 2011 | జనవరి | 1 | నగదుకు సరుకుల కొనుగోలు ₹ 70,000 |
| | జనవరి | 2 | స్టీవ్ కంపెనీకి అరువుపై అమ్మిన సరుకులు ₹ 38,000 |
| | ,, | 15 | నగదుకు అమ్మిన సరుకులు ₹ 9,000 |
| | ,, | 21 | చెక్కు ద్వారా, స్టీవ్ కంపెనీ చెల్లించినది ₹ 35,000 |
| | ,, | 22 | చెక్కు ద్వారా స్టేషనరీ కోసం చెల్లించినది ₹ 2,000 |
| | ,, | ,, | నగదు ద్వారా టెలీఫోన్ బిల్లు చెల్లింపు ₹ 500 |
| | ,, | 31 | నగదుతో చెల్లించిన అద్దె ₹ 2,000 |
| | ,, | ,, | నగదుతో చెల్లించిన జీతాలు ₹ 3,000 |
| | ,, | ,, | సొంతానికి వాడుకున్న నగదు ₹ 5,000 |

**6. క్రింద ఇచ్చిన ప్రాజెక్టులలో ఒకదానిని తయారుచేయండి. (6 మార్కులు)**

a. నగదు పుస్తకం నిల్వ ₹ 7,800. నగదు పుస్తకాన్ని, పాస్ పుస్తకంతో పోల్చినపుడు, ఈ క్రింది విషయాలు బయటపడినాయి.

i. బ్యాంకులో డిపాజిట్ చేసిన చెక్కులు, క్లియర్ కానివి ₹ 3,000
ii. జారీ చేసిన చెక్కులు, బ్యాంకులో దాఖలుచేయనివి ₹ 1,500
iii. బ్యాంకు వారు చెల్లించిన ఇన్సూరెన్స్ ప్రీమియం ₹ 2,000
iv. పాస్‌బుక్‌లో మాత్రమే నమోదైన వడ్డీ ₹ 400
v. బ్యాంకు చార్జీలు ₹ 100
vi. ఖాతాదారులు నేరుగా బ్యాంకులో జమచేసినది ₹ 4,000. బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిక తయారుచేయండి.

b. మీ మిత్రునితో సంప్రదించి, టాలీ సాఫ్ట్‌వేర్ ఓపెన్ చేయడానికి అవసరమైన పద్ధతి మరియు హార్డ్‌వేర్‌ను కనుగొనండి. టాలీ ERP 9.0లో కంపెనీ క్రియేట్ చేసి, దానిని సంబంధించిన ప్రింట్‌అవుట్‌లను జత చేయండి.

# చిత్రకళ (225)

## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**సూచన:** i. అన్ని ప్రశ్నలకు సమాధానము రాయండి. ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ఇవ్వబడ్డాయి సూచించబడినవి.
ii. మీ పేరు, ధృవీకరించిన సంఖ్య, విషయ జ్ఞానాలను ప్రశ్నాపత్రం మొదటి పేజిలో వ్రాయండి.

**1. ఈ క్రింద తెల్పిన వాటి నుండి ఏదైనా ఒక ప్రశ్నకు సుమారు 40-60 పదాలతో సమాధానాలు వ్రాయండి. (2 మార్కులు)**

a. అనుభావన వాదంలో గల కళారూపాలను గురించి క్లుప్తంగా వ్రాయండి. (పాఠం-6)

b. అనుభావన వాదంలోని వివిధ నృత తరగతుల చిత్ర రూపాలలో వైవిధ్యాలను వివరించండి. (6వ పాఠ్యాంశంలో చూడండి)

**2. ఏదైనా ఒక ప్రశ్నకు సుమారు 40-60 పదాలలో సమాధానాలివ్వండి. (2 మార్కులు)**

a. ఏదైనా అత్యంత ఘనతగల ఒరిస్సా వాస్తుకళ గురించి వ్రాయండి. (6వ పాఠ్యాంశం)

(లేదా)

b. కల్పసూత్ర చిత్రకళలో కళాకారులు ఎన్నుకొన్న ప్రకరణలను వివరించండి. (3వ పాఠ్యాంశం)

**3. ఈ క్రింద ఇవ్వబడిన ఏదైనా ఒక ప్రశ్నకు సుమారు 40-60 పదాలలో వివరించండి. (2 మార్కులు)**

a. అతని నిరంతర పరిశ్రమే అత్యద్భుత జల ఉద్యానవనము'' ఎవరి గురించి తెల్పిరి. దానికి గురించి వివరించండి. (6వ పాఠ్యాంశం)

b. పాల్‌సెజానేను ఏ ఐరోపా చిత్రకళ ప్రభావితం చేసింది అని దానిని గురించి మీ సొంత వాక్యాలతో వ్రాయండి. (3 & 6వ పాఠ్యాంశం)

**4. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సుమారు 100-150 పదాలతో సమాధానాల్వింండి. (4 మార్కుల)**

a. వాస్తవిక రూపాలనుండి అవాస్తవిక రూపాలను సృష్టించిందెవరో మీ సొంత వాక్యాలతో వ్రాయండి. (3 & 6వ పాఠ్యాంశం)

b. ప్రఖ్యాత 'శృంగార' చిత్రాన్ని అధ్యయనం చేస్తూ అందలి వెలుగునీడల ప్రాముఖ్యతను తెల్పండి. (3వ పాఠ్యాంశం)

**5. క్రింద తెల్పిన దానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానాలివ్వండి. (4 మార్కులు)**

a. కల్పసూత్ర చిత్రకళ యందు కళాకారుడి ప్రాధాన్యతను వివరిస్తూ జైన్ సూక్ష్మ చిత్రకళను గురించి సమాధానాలివ్వండి. (3వ పాఠ్యాంశం)

(లేదా)

b. భారతీయ జానపద చిత్రకళలో ఉద్భవించిన ఏవైనా నాలుగు ఆచారబద్ధత గల చిత్ర రూపాలను వివరించండి. (6వ పాఠ్యాంశం)

**6. క్రింద ఇవ్వబడిన వాటి నుండి ఏదైనా ఒక ప్రాజెక్టును రూపొందించండి. (4 మార్కులు)**

a. అల్పన మరియు కోళం నేల చిత్రాల నుండి ఉత్తేజితులై అందం ద్రవాన్ని మీ చేతివేళ్ళతో ఒక డిజైన్‌గా రూపొందించుటలో వివిధ ఆకారాలను మరియు గుర్తులను వినియోగించాలి. పిమ్మట వాటిని ఒక ఛాయా చిత్రంగా మలచి దానిని ఒక తెల్లకాగితంపై అంటించాలి.

(లేదా)

b. ఏది వీధి దీపాలను మీకున్న దృగ్గతి జ్ఞానం (Perspective) చక్రవాళరేఖ (Horizantal) గీచి దానిలోని తిరోహిత బిందువుతో (Vendering Point) చిత్రీకరించండి.

# డేటా ఎంట్రీ కార్యకలాపాలు (229)
## ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్

**గరిష్ఠ మార్కులు: 20**

**గమనిక:** i. అన్ని ప్రశ్నలకు తప్పనిసరి ప్రశ్నలకు పక్కన ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ఇస్తారు.

ii. జవాబు పత్రం మొదటి పేజీలో మీ పేరు, నమోదు సంఖ్యలు, AI పేరు మరియు సబ్జెక్ట్‌ను వ్రాయండి.

**1. ఈ క్రింద ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సుమారు 40-60 పదాలతో సమాధానాలు వ్రాయండి. (2 మార్కులు)**

a. శేఖర్ "నోటేషన్స్" పేరుతో కొత్త ఫోల్డర్‌ని సృష్టించాలనుకున్నారు. కానీ "నోట్స్" పేరుతో ఫోల్డర్‌ని తప్పుగా క్రియేట్ చేసారు. ఫోల్డర్‌ని "నొటేషన్స్"గా పేరు మార్చడానికి దశలను పేర్కొనండి. (పాఠం-2 చూడండి)

b. రాజ్ స్వయంగా కంప్యూటర్ హార్డ్‌వేర్ భాగాలను మార్కెట్ నుండి కొనుగోలు చేసి అసెంబుల్ చేయాలనుకుంటున్నాడు. కంప్యూటర్‌ని సమీకరించడానికి అవసరమైన ఏవైనా నాలుగు ముఖ్యమైన భాగాలను పేర్కొనండి. అసెంబ్లింగ్ చేసిన తర్వాత కంప్యూటర్‌ను ఇన్‌స్టాల్ చేయడానికి ముందుగా దిగువ జాబితా నుండి ఏ సాఫ్ట్‌వేర్ అవసరం? (పాఠం-2 చూడండి)

i. డ్రైవర్ సాఫ్ట్‌వేర్

ii. ఆపరేటింగ్ సిస్టమ్

iii. పదాల ప్రవాహిక

iv. యాంటీ - వైరస్ సాఫ్ట్‌వేర్

**2. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. శృతి తన కంప్యూటర్‌లోని ఫైల్స్, ఫోల్డర్స్ మరియు స్టోరేజ్ డివైజ్‌ల క్రమానుగత జాబితాను తెలుసు కోవాలనుకుంటోంది. వివరాలతో కూడిన ఫైల్స్ మరియు ఫోల్డర్స్‌ను వీక్షించే దశలను ఆమెకు సూచించండి. (పాఠం-3 చూడండి)

b. క్రింది వాటిలో కీబోర్డ్ షార్ట్‌కట్ కీలను వ్రాయండి. (పాఠం-3 చూడండి)

i. పేజి విరామమం

ii. సబ్‌స్క్రిప్ట్

iii. మునపటి సెల్‌కి వెళ్లండి

iv. డబుల్ అండర్ లైన్

**3. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 40-60 పదాలలో సమాధానం వ్రాయండి. (2 మార్కులు)**

a. రాహుల్ ఒక పత్రాన్ని సృష్టించారు మరియు దానిని ఇతరుల నుండి రక్షించాలనుకుంటున్నారు. సృష్టించిన పత్రాన్ని రక్షించడానికి దశలను వ్రాయండి. (పాఠం-3 చూడండి)

b. వర్క్ షీట్ మరియు వర్క్‌బుక్ మధ్య తేడాను గుర్తించండి. (పాఠం-6 చూడండి)

**4. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలతో సమాధానం ఇవ్వండి. (4 మార్కులు)**

a. టైపింగ్ స్క్రీన్ ఆబ్జెక్ట్, ఇన్సర్షన్ పాయింట్, మౌస్ పాయింటర్ మరియు ఎండ్-ఆఫ్-డాక్యుమెంట్ మార్కర్‌ను నిర్వచించండి. (పాఠం-3 చూడండి)

b. ఫ్రిజ్ పాన్‌ని వివరించండి. తగిన ఉదాహరణ సహాయంతో ఫ్రిజ్ పాన్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొనండి. దీన్ని చేయడానికి దశలను వ్రాయండి. (పాఠం-6 చూడండి)

5. **క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు 100-150 పదాలలో సమాధానం వ్రాయండి. (4 మార్కులు)**

a. రాహుల్ తన కంప్యూటర్‌లో సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేయాలనుకుంటున్నాడు. సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయడానికి మరియు సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసే దశలను తెలియచేయడానికి అతనికి సహాయం చేయండి. కానీ రాహుల్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయడంలో తప్పు చేసాడు మరియు ఇప్పుడు అతను ఇన్‌స్టాల్ చేసిన ప్రోగ్రామ్‌ను తొలగించాలనుకుంటున్నాడు. సాఫ్ట్‌వేర్ అన్ఇన్‌స్టాల్ చేయడానికి దశలను జాబితా చేయండి. (పాఠం-2 చూడండి)

b. రీచ్ రిక్రూట్‌మెంట్ కంపెనీలో హెచ్‌ఆర్ మేనేజర్ స్వాతి, అభ్యర్థుల రెజ్యూమ్‌లను స్ప్రెడ్‌షీట్‌లో భద్రపరిచారు. జూనియర్ ఇంజనీర్ పోస్టుకు 15 మంది అభ్యర్థులు ఉన్నారు. అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసేందుకు నాలుగు రౌండ్లు నిర్వహించారు. నిర్వాహకుడు స్ప్రెడ్‌షీట్‌లో నిర్వహించె ప్రతి రౌండ్ ఇంటర్వ్యూలో రహస్యవ్యాఖ్యలను నిల్వ చేయాలనుకుంటున్నారు. అతని వర్క్‌బుక్‌ను సురక్షితంగా ఉంచడానికి వివిధ మార్గాలను వివరించండి. (పాఠం-6 చూడండి)

6. **క్రింద ఇవ్వబడిన ప్రాజెక్ట్‌లలో ఏదైనా ఒకదాన్ని సిద్ధం చేయండి. దిగువ పట్టికలో చూపిన విధంగా కొత్త వర్క్‌బుక్‌ని సృష్టించండి మరియు ఫైల్స్‌ను "పేరోల్"గా సేవ్ చేయండి.**

i. కావలసిన విధంగా ఖచ్చితమైన సెల్ స్థానాల్లో లేబుల్‌లు మరియు విలువలను నమోదు చేయండి.

ii. A4, A8 సెల్‌లలో ఉద్యోగ సంఖ్యను ఉంచడానికి ఆటోఫిల్‌ని ఉపయోగించండి.

iii. నిలువు వరుసల వెడల్పు మరియు అడ్డు వరుసల ఎత్తును తగిన విధంగా సెట్ చేయండి.

iv. లేబుల్ అమరికను (alignment) తగిన విధంగా సెట్ చేయండి.

v. వ్రాప్ టెక్స్ట్‌ని ఉపయోగించండి మరియు కావలసిన విధంగా సెల్‌లను విలీనం చేయండి.

vi. పట్టికకు కావలసిన విధంగా అంచులు, గ్రిడ్‌లైన్‌లు మరయు షీడింగ్‌ని వర్తింపజేయండి.

vii. సెల్ $B_2$ని షార్ట్ డేట్ ఫార్మాట్‌లో ఫార్మాట్ చేయండి.

viii. ఉద్యోగికి స్థూల జీతం లెక్కించండి.

ix. వర్క్‌షీట్‌ను పేజీలో నిలువుగా మరియు అడ్డంగా సెట్ చేయండి.

x. మీ పనిని సంరక్షించుకోండి.

| | (A) ఎ | (B) బి |
|---|---|---|
| 1. | పేరోల్: | |
| 2. | తేది: | |
| 3. | EMP NO: | EMP NAME: |
| 4. | E001 | రాహుల్ |
| 5. | E002 | శేఖర్ |
| 6. | | సంగీత |

(పాఠం-6 చూడండి)

b. కొత్త డాక్యుమెంట్‌ని రూపొందించే విషయంలో పత్రాన్ని నిర్వహించమని అనూప్‌ను అతని ఉపధ్యాయుడు నిర్దేశించాడు. పత్రానికి కంటెంట్‌ని జోడించి, ఆ పత్రాన్ని తర్వాత కోసం సేవ్ చేయండి. పత్రాన్ని సృష్టించడానికి, పత్రాన్ని సేవ్ చేయడానికి పత్రాన్ని సవరించడానికి దశలను పేర్కొనండి. (పాఠం-3 చూడండి)